*జీవితమంటే పీకలదాకా తాగడం, కడుపునిండా తినడం, కంటినిండా నిద్రపోవడం మాత్రమే అని రాజయ్య వుద్దేశ్యం*

రాజయ్యకి ఒళ్లంతా నొప్పులు పుట్టేదాకా పనిచేయడం, సంపాదించిందాన్నంతా తాగేయడం, తాగి మత్తులో కలలు గనడం అలవాటు అలవాటు తప్పకుండా ప్రతిరోజూ తప్పనిసరిగా తాగాలనేది అతని లక్ష్యం అందుకోసం అతను రిక్షాలు తొక్కుతాడు, కూలీ పని చేస్తాడు బండలు మోస్తాడు ఏపని దొరికితే ఆ పని చేస్తాడు ఏదీ దొరకనినాడు గాంధీ హాస్పిటల్‌లో రక్తాన్నమ్ముకుంటాడు

బ్లడ్ బాంక్‌కు రక్తాన్నమ్మడం ఒ త్యాగమనిగానీ ఓ గొప్ప విషయమనిగానీ రాజయ్య ఎన్నడూ అనుకోలేదు ఎవరికో తన రక్తం కావాలి తనకు డబ్బు కావాలి డబ్బుతో సారా కావాలి అంతే

'కాని ఇన్ని కనిపెట్టిన మనిషి రక్తాన్ని తయారు చేయడం మాత్రం కనుక్కోలేదు ఎందుకో' అని రాజయ్య ఎన్నోసార్లు తనకు తాను ప్రశ్నించుకున్నాడు ప్రశ్నించుకుని ఎన్నడూ అతను మాత్రం బాధ పడలేదు ఎందుకంటే రక్తాన్ని తయారుచేయడం కనిపెట్టిన మర్నాడు ఇలా రక్తాన్నమ్ముకునే అవకాశం ఖూడా తనకుండదుకాబట్టి

అప్పారావు హోటల్లో ఓ ప్లేటు పూరీ కొట్టేసి తేన్చి బయటికొచ్చాడు రాజయ్య వచ్చి నడచిపోతున్న ఎవర్నో టైమడిగాడు తొమ్మిది దాటింది

ఇవ్వాళ రిక్షా దొరకలేదు కిరాయకు ఎక్కడా కూలీకూడా దొరకలేదు జేబులో నేమో ఒక్క పైసా లేదు ఉన్న ఒక్క ముప్పావలా యింతకుముందు అప్పారావు హోటల్లో స్వాహా ఐంది

అప్రయత్నంగానే కుడిచేయి దండదిక్కు చూచుకున్నాడు రాజయ్య నల్లగా, యినుప ముద్దల్లా కండలు వడిదిరిగి వున్నాయి

'నీయవ్వ తన ఒంటరి తిండి మా దండిగా ఒంటిని పెంచుతాంది'

గబగబా గాంధీ ఆస్పత్రి దిక్కు నడిచాడు బ్లడ్ బాంక్‌లో రక్తాన్నిచ్చేవాళ్లెవరూ లేరు వాతావరణం నిశ్శబ్దంగ, గమ్మత్తుగా వుంది వంగి గదిలోకి చూశాడు ఇదివరకు తనకు తెలిసున్న బాయ్ కనబడతాడేమోనని ప్చ్ ఎవరూ లేరు .ఎవరూరారు వరండాలో కుర్ర బెంచీమీద కూర్చొని బీడీ వెలిగించాడు,

ఇటు పొగ వాసనా, అటు దవాఖాన ఫీనైల్ వాసనా కలెగలసి ఓ రకమైన తమాషా వాసనొస్తోంది బీడీ రాలుస్తూ ఏటో చూస్తూ ఏదో ఆలోచిస్తూ వుండిపోయాడు

ఓ పావుగంటయింతర్వాత గదిప్రక్కనుండి ఎవరో ఓ మనిషొచ్చి రాజయ్య పక్కనే కూర్చుని నెమ్మదిగా జేబులోనుండి బీడీతీసి అగ్గిపుల్లడిగ్ డు

అగ్గి పెట్టె యిస్తూ మనిషిని స్పష్టంగా చూశాడు రాజయ్య అతన్ని యిదివరకు ఎన్నడూ తను చూడలేదు బట్టలూ, వేషమూ అన్నీ ఎంతో మామూలుగానే వున్నాయి తనలాంటి మనిషే అనుకున్నాడు

తనిక్కడికి రాక దాదాపు మూడు నెలలు దాటింది ఒకవేళ ఇతనే ఇక్కడి బాయేమో

"రక్తాన్నిచ్చేటానికొచ్చినవా" అన్నాడతను అగ్గిపెట్టెను తిరిగిస్తూ.

"ఆఁ "

"ఎంతిస్తాండ్లు వీళ్లు—" బీడీ నుసి రాలుస్తున్నాడు సీరియస్‌గా

"వీళ్ల సీసుంటదిగద దానెడు తీస్కుంటరు పదిరూపాలిత్తరు"

"నేను పదిహేను రూపాలిత్త నాకిస్తవా"

రాజయ్యకు కొత్తగా అనిపించింది కాస్త సర్దుక్కూర్చుని "నీకెందుకు రక్తం—" అన్నాడు

"కావాలె నీకు పదికి బదులు పదిహేనిస్త నువ్వు వాళ్లకిచ్చే రక్తాన్నే నాకియ్యాలి"


ఏమిటిది ఎవరీ మనిషి

"అచ్చా .ఎక్కడియ్యాలె ... ఎవరికియ్యాలె "




# ఇదికూడా ఒక కథే

రామాచంద్రమౌళి




## ఇదికూడా ఓ కథే

"నాకే ఇయ్యాలి...గని ఈ దవాఖాన్లనే తీసుకుంట."

"సరే..."... తనకే ఐదురూపాయలు లాభం.

"పక్కా"

"పక్కా"—

జేబులోంచి ఓ ఐదురూపాయల నోటు తీస్నాడు బయానా!

రాజయ్యకంతా చిత్రంగా వుంది...ఇతనికి రక్తమెందుకా అని ఆలోచిస్తున్నాడు. ఈ మనిషి లాయాకు నాళ్ళెవరైనా సీరియస్‌గా వున్నట్టున్నారా లోపల—అంటే అలాంటి ఆందోళనగానీ, గాబరాకానీ అస్సలే లేవు మనిషిలో...మరేమిటి.

ఇంతలోనే అతను గదిలోకెళ్ళాడు, వెంటనే ఎవరో కొత్త నార్స్ బాయ్ వచ్చి బ్లడ్ సాంపుల్ తీసుకెళ్ళాడు గ్రూప్ డిసైడ్ చేయడంకోసం.

"ఏమైనా పోవాల్సిన తొందరున్నదా నీకు—" అన్నాడా కొత్త మనిషి రాజయ్యనుద్దేశించి.

"స్...లేదు"

"పా...అందాక మనం హోటల్కుపోయి టిఫిన్ చేసి వద్దాం—"

పదిహేను రూపాయలు... పైగా టిఫిన్ ఖర్చుకూడానా...పచ్చో బాగుంది బాగుంది.

"పా—"

ఇద్దరూ వెళ్ళిపోయారు పక్క అప్పారావు హోటల్లోకి.

ముందు వడ ... తర్వాత ఇడ్లీ ఆతర్వాత దోశ—చివర్న కాఫీ. రాజయ్య తృప్తిగా త్రేన్చమన్నాడు. అతనికి వెంబడున్న మనిషి ముందు ఎంతో మంచివాడుగా, పదివంతుకు పదిహేను రూపాయలిస్తున్నందుకు తర్వాత కాస్త అమాయకుడుగా... చివరికి తనకంటే ఎంతో ఎంతో తెలివితక్కువవాడుగా కనిపించాడు.

"నీపేరు —" అడిగాడు రాజయ్య బీడీ అంటించుకుంటూ.

"నిరల్"

"ఏం పని చేస్తావ్"

"అన్ని...ఏది దొరికితే అది"

"ఇప్పుడు నేనిచ్చే నెత్తుర్నేంజేస్కుంటవ్"

"పనున్నది"

—నిశ్శబ్దం ..., రోడ్డుమీద రొద పెరుగుతోంది.

"నువ్వేంజేస్తవ్" విఠల్ అడిగాడు.

"రిక్షా తొక్కుత. కూలీ పని జేస్త... ఏది దొరుకుతె అది"

"ఇయ్యాల పోలే మరి"


దేవి పిల్స్ REGD.

వాడండి ముఖ్యంగా ఆలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధతో కూడిన లేక ఆగిపోయిన బహిష్టుకు

స్త్రీలలోని అనారోగ్యములకు ఎన్నిటికో ఔషధం

SEALED PACKING: 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS

MFRS: SEENU & CO., MADRAS-21


## ఇదికూడా ఓ కథే

"పని దొర్కుతే"

టైం గడుస్తోంది ... ఇద్దరూ ఏవేవో మాట్లాడారు ... అటు ఇటూ తిరిగారు. చివరికి బ్లడ్ బ్యాంక్ బాయ్ వచ్చి సైగ జేసింతర్వాత గబగబా దవాఖాన లోపలికి నడిచారు.

రాజయ్యను గదిముందటి బెంచీ పై కూర్చుండబెట్టి విఠల్, బాయ్ తొందర తొందరగా లోపలికి నడిచారు.

ఐదు నిముషాలైంది ... పది నిముషాలు కావస్తోంది.

— పదిహేను.

రాజయ్య వంగి గదిదిక్కు చూశాడు. అటుదిక్కు వరండాలో విఠల్, బాయ్, ఇంకె వరో మనిషి ఎంతో గంభీరంగా మాట్లాడు తున్నారు.

— ఏమ్మాట్లాడుతున్నారో ... పాపం ... ఆ కొత్తమనిషెవరో ఎంతో గాబరాగా కనిపిస్తున్నాడు.

ఇంకో నాల్గయిదు నిముషాల తర్వాత బాయ్ వచ్చి "కమాన్ రావయ్యా" అన్నాడు రాజయ్యను.

లోపలికి వెళ్ళగానే..బెడ్ ప్రక్కనె స్టాండ్.. స్టాండ్‌కు గాజుసీసా, రబ్బర్ గొట్టం ... అప్రక్కనే డాక్టర్, నర్స్.

బెడ్‌మీద పడుకున్నాడు. చేతికి సిరంజి నెక్కించింది నర్స్.

శరీరంలోనుండి ప్రాణాలను పిండుతున్న ట్టుగా బాధ. రక్తం ఒక్కొక్క బొట్టే సీసాలోకి పడుస్తోంది. రాజయ్య గట్టిగా కళ్లు మూసుకున్నాడు ... అంతా చీకటి ... చీకటి.

డాక్టర్ ఎటో వెళ్లిపోయి నట్టున్నాడు. నర్స్‌కూడా వరండాలోకి పోయినట్టున్నది. నిశ్శబ్దం...అంతా నిశ్శబ్దం.

దాదాపు ఓ అరగంట గడిచినట్టున్నది. భారంగా కళ్లు తెరిచాడు రాజయ్య ... సీసా నిండబోతోందిక. ఇంకా కొద్దిక్షణాలు. అంతే.

"నర్సమ్మా ... ఏం బ్యారం రా ఇది. ఈసారికి ఐదు తీస్కో. వాడిచ్చిన అరవై రూపాయల్ల డాక్టర్‌సాబ్‌కు పది, నీకైదు, వానికి పదిహేను, చిల్లర ఐదుపోంగ ఇక నాకేం మిగుల్తయి చెప్పు. ఈసారైతేగాని ఇంకోసారి అరూపాయలిత్త తియ్—"

విఠల్ కంఠం అది ... బాయ్ తో మాట్లాడుతున్నాడా...?

అంటే...తన రక్తం అక్కరున్న మనిషి దగ్గర వీళ్లు అరవై రూపాయలు తీసుకుని తనకు పదిహేను రూపాయలిచ్చి మిగిలినవి వీళ్లు పంచుకుంటున్నారా ... కమీషన్ ... రక్తంతో బేరం, కమీషన్ ... ఛీ ఛీ —

నర్స్ సిరంజి తీసేసి పదిరూపాయలిచ్చింది.

ప్రభుత్వం పది రూపాయలు, విఠల్ ఐదు రూపాయలు—మొత్తం పదిహేను.

— అటు అరవై ... ఇటుపది ... ఐదు... అరవై...అరవై...ఐదు...పది.

బయటకొచ్చిన రాజయ్యకు విఠల్ జలగలా, దయ్యంలా, రాక్షసునిలా ఎంతో వికృతంగా కనిపించాడు.


సినీ కమాండర్

తెలుగు సినిమా మాసపత్రిక

పూర్తి ఆఫ్‌సెట్ ముద్రణతో
అత్యంతాకర్షణీయంగా
ఆరు రంగుల చిత్రాలతో విలక్షణమైన
కొత్త తరహా మాస పత్రికగా నూతన దృక్పథాన్ని
ప్రతిబింబించే కథలు వ్యాసాలతో
అంతర్జాతీయంగా వివిధ భాషల్లోని
సినిమా విశేషాలతో 1/4 క్రౌన్ సైజులో
ఉగాదికే విడుదల కాబోతుంది!

అన్ని చోట్లా ఏజెంట్లు కావాలి!!

సినీ కమాండర్

IV-S-37 లాల్‌బహదూర్ స్టేడియం
హైదరాబాద్-500001